సూర్యోదయ వార్త

తెలుగు దినపత్రిక

ప్రతి అక్షరం ప్రజల కోసం...

తెలంగాణ, ఆంధ్ర ప్రదేశ్ | సంపుటి: 2 | సంచిక : 55 | శనివారం21.11. 2026 | పేజీలు :8 | వెల: 2

‘మా ఆట తెలంగాణలో మొదలు పెడుతున్నాం’



హైదరాబాద్‌సూర్యోదయ వార్త

తెలంగాణ రాష్ట్రంలో ఇక బీజేపీ తన ఆటను షురూ చేస్తుందని, ఇక కాంగ్రెస్, బీఆర్ఎస్‌ల సంగతి చూస్తామని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి హెచ్చరించారు. తెలంగాణ ప్రజలు ఆ రెండు పార్టీలను రోడ్డు మీద నిలబెట్టడానికి సిద్ధంగా ఉ?న్నారన్నారు. వచ్చే ఎన్నికల్లో తెలంగాణ, కర్ణాటక, హిమాచల్ ప్రదేశ్‌ల్లో కాంగ్రెస్ చిత్తు చిత్తుగా ఓడిపోవడం ఖాయమని కిషన్‌రెడ్డి జోస్యం చెప్పారు. ఇక రాహుల్ గాంధీ లోకజ్ఞానం లేకుండా మాట్లాడుతున్నారని, భారతదేశాన్ని పదే పదే విమర్శిస్తున్నారని కిషన్‌రెడ్డి మండిపడ్డారు. 60 ఏళ్ల పాటు దేశాన్ని కాంగ్రెస్ భ్రమ్మ పట్టించిందని, అన్నింటిలోనూ అవినీతి చేశారని ధ్వజమెత్తారు. కాంగ్రెస్, గాంధీ కుటుంబం గురించి దేశ ప్రజలకు మొత్తం తెలుసని ఎద్దేవా చేశారు. ‘ బీజేపీ 8 పార్లమెంట్ సీట్లు ఎలా గెలిచిందో రేవంత్ రెడ్డిని అడగండి. వచ్చే రెండు ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీజేపీ గెలుస్తుంది. కాంగ్రెస్, బీఆర్ఎస్‌లు రెండు పార్టీలు వారి గుట్టును విప్పుకుంటున్నాయి. ఆ రెండు పార్టీలకు ఎందుకు ఓటేశామని ప్రజలు అనుకుంటున్నారు. తెలంగాణలో బీజేపీ అధికారంలోకి వస్తుంది. తెలంగాణ ప్రజల సంక్షేమానికి బీజేపీ కృషి చేస్తుంది. అప్పులు చేసి తెలంగాణ రాష్ట్రాన్ని కాంగ్రెస్, బీఆర్ఎస్‌లు దోపిడికి పాల్పడ్డాయి’ అని విమర్శించారు.

‘రేవంత్.. నాపై పోటీ చేసి గెలువు..’

హైదరాబాద్: సిద్దిపేట సభలో సీఎం రేవంత్ రెడ్డి చేసిన విమర్శలకు బీఆర్ఎస్ సీనియర్ నేత, మాజీ మంత్రి హరీష్‌రావు స్ట్రాంగ్ కౌంటరిచ్చారు. సీఎం రేవంత్‌రెడ్డికి దమ్ముంటే సిద్ధిపేటలో తనపై పోటీకి రావాలంటూ సవాల్ విసిరారు. సిద్ధిపేటలో తనపై ఎవర్నో నిలబెట్టడం కాదు.. నేరుగా సీఎం రేవంత్ పోటీ చేయాలని చాలెంజ్ చేశారు. నీళ్ల విషయంలో నాడు-నేడు కాంగ్రెస్ ద్రోహం చేసిందని, అసెంబ్లీ వేదికగా ఆధారాలు బయటపెడతా అని హరీష్ స్పష్టం చేశారు. రేవంత్‌రెడ్డి ఫ్రస్టేషన్‌లో తన ఎత్తు గురించి, కేటీఆర్ గడ్డం గురించి మాట్లాడుతున్నారని మండిపడ్డారు. అసలు తన ఎత్తు, కేటీఆర్ గడ్డం గురించి రేవంత్ మాట్లాడాల్సి అవసరం ఏంటని, ఇది ఫ్రస్ట్రేషన్ కాక మరేమిటని ప్రశ్నించారు. కాగా, సిద్దిపేటలో నాలుగు దశాబ్దాలుగా ‘మామ, అల్లుడు, బావమరిది’ అంటూ కుటుంబ రాజకీయాలు చేస్తున్నార ఎద్దేవా చేశారు సీఎం రేవంత్. 2029 ఎన్నికల్లో సిద్దిపేట గడ్డపై కాంగ్రెస్ జెండా ఎగురవేసి, ఇక్కడి నుంచి గెలిచిన వారికి మంత్రి పదవి ఇస్తామని సవాల్ విసిరారు. దీనిపై హరీష్ స్పందిస్తూ.. ఇక్కడ ఎవరో పోటీ చేసి గెలవడం ఎందుకు తనపై పోటీ చేసి సీఎం రేవంత్ గెలిచి చూపించాలని ప్రతి సవాల్ విసిరారు.





దానం నాగేందర్‌కు హైకోర్టు నోటీసులు

ఎన్నిక చెల్లదంటూ విజయారెడ్డి పిటిషన్

తదుపరి విచారణ డిసెంబర్ 5న

దేశ ప్రతిష్టను దెబ్బతీస్తున్న రాహుల్

భారత ప్రగతిపై తప్పుడు ప్రచారం

కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి

భూ రీసర్వేకు ఆరు దశల్లో మార్గదర్శకాలు

పారదర్శకతకు ప్రాధాన్యమిస్తూ సీసీఎల్‌ఏ ఉత్తర్వులు





2047 నాటికి 3 ట్రిలియన్ డాలర్ల తెలంగాణ!

- 2034 నాటికి ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దుతాం
- దేశ జీడీపీలో తెలంగాణ వాటాను 10 శాతానికి పెంచడమే లక్ష్యం
- మూడు జోన్లుగా రాష్ట్ర సమగ్రాభివృద్ధికి ప్రత్యేక ప్రణాళికలు
- మౌలిక సదుపాయాలు, ప్రజా సంక్షేమానికి పెద్దపీట
- ప్రజాస్వామ్య పరిరక్షణకు రాహుల్ నాయకత్వం అవసరం
- ‘సదరన్ రైజింగ్ సమ్మిట్’లో సీఎం రేవంత్ రెడ్డి

2047 నాటికి తెలంగాణను 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక శక్తిగా తీర్చిదిద్దడమే తమ ప్రభుత్వ ప్రధాన సంకల్పమని సీఎం రేవంత్ రెడ్డి ప్రకటించారు. హైదరాబాద్‌లో జరిగిన ‘సదరన్ రైజింగ్ సమ్మిట్ 2026’లో పాల్గొన్న ఆయన, రాష్ట్రాన్ని మూడు జోన్లుగా విభజించి సమగ్ర అభివృద్ధికి ప్రణాళికలు రచిస్తున్నట్లు వెల్లడించారు.

హైదరాబాద్‌సూర్యోదయ వార్త

2047 నాటికి తెలంగాణను 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక శక్తిగా తీర్చిదిద్దడమే తమ ప్రభుత్వ ప్రధాన సంకల్పమని సీఎం రేవంత్ రెడ్డి ప్రకటించారు. హైదరాబాద్‌లో జరిగిన ‘సదరన్ రైజింగ్ సమ్మిట్ 2026’లో పాల్గొన్న ఆయన రాష్ట్ర భవిష్యత్ ప్రణాళికలు, దేశ రాజకీయ పరిస్థితులపై మాట్లాడారు. 2047 నాటికి భారత్‌ను 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా మార్చాలన్న లక్ష్యంలో తెలంగాణ గణనీయమైన పాత్ర పోషించాల్సి ఉందన్నారు. ఈ క్రమంలో ‘తెలంగాణ రైజింగ్’ పేరుతో ప్రత్యేక అభివృద్ధి ప్రణాళికను రూపొందించినట్లు తెలిపారు. 2034 నాటికి రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను ఒక ట్రిలియన్ డాలర్లకు (లక్ష కోట్ల డాలర్లు), 2047 నాటికి మూడు ట్రిలియన్ డాలర్లకు చేర్చాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు వివరించారు. దేశ జనాభాలో తెలంగాణ వాటా 2.5 శాతం కాగా, జీడీపీలో రాష్ట్రం ప్రస్తుతం 5 శాతం భాగస్వామ్యం కలిగి ఉందని, భవిష్యత్తులో ఈ వాటాను 10 శాతానికి పెంచడమే లక్ష్యమని చెప్పారు. దేశ పురోగతిలో దక్షిణాది రాష్ట్రాల సహకారం ఎంతో కీలకమని పేర్కొన్నారు.



పట్టణాల అభివృద్ధికి రూ. 20 వేల కోట్ల ప్రణాళిక!

- అంతర్జాతీయ ఆర్థిక సంస్థల సహకారంతో భారీ ప్రాజెక్టులకు ప్రతిపాదనలు
- పర్యావరణ పరిరక్షణకు ప్రాధాన్యమివ్వాలి
- సీఎం రేవంత్ రెడ్డి

2

భూ రీసర్వేలో నిర్లక్ష్యానికి తావులేదు

మంత్రి పొంగులేటి



రాష్ట్రంలో దశాబ్దాలుగా కొనసాగుతున్న భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపడంతో పాటు, ప్రతి రైతుకు తన భూమిపై స్పష్టమైన, వివాదరహితమైన హక్కులు కల్పించాలనే లక్ష్యంతో చేపట్టిన భూ రీసర్వే కార్యక్రమాన్ని పకడ్బందీగా అమలు చేయాలని రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అధికార యంత్రాంగాన్ని ఆదేశించారు. భూముల సరిహద్దులు, విస్తీర్ణం, క్షేత్రస్థాయి స్వాధీనం, రెవెన్యూ రికార్డుల మధ్య ఉన్న వ్యత్యాసాలను శాస్త్రీయంగా, పారదర్శకంగా గుర్తించి, భవిష్యత్తులో ఎలాంటి భూ వివాదాలకు ఆస్కారం లేకుండా పక్కా భూ రికార్డులను రూపొందించడమే ఈ రీసర్వే ప్రధాన ఉద్దేశమని స్పష్టం చేశారు.

ఈ ప్రక్రియలో రైతులే కేంద్రబిందువుగా ఉండాలని, వారి సమక్షంలోనే భూముల కొలతలు చేపట్టి, ప్రతి దశలో వారికి పూర్తి సమాచారం అందించాలని సూచించారు. భూ పరిపాలన ప్రధాన కమిషనర్ రూపొందించిన స్టాండర్డ్ ఆపరేటింగ్ ప్రొసీజర్ మార్గదర్శకాలను క్షేత్రస్థాయిలో తప్పకుండా అమలు చేయాలని, రీసర్వేను సాధారణ పరిపాలనా కార్యక్రమంగా కాకుండా ప్రత్యేక లక్ష్యంగా తీసుకొని నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. తెలంగాణ సర్వే మరియు సరిహద్దుల చట్టం-1923, తెలంగాణ భూ భారతి (భూమిలో హక్కుల రికార్డు) చట్టం-2025 నిబంధనలకు అనుగుణంగా హైదరాబాద్ మినహా అన్ని జిల్లాల్లో కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు, ఆర్డీవోలు, తహశీల్దార్లు, సర్వే అధికారులు సమన్వయంతో పని చేయాలని స్పష్టం చేశారు.

సీఈసీ, ఈసీ నియామక చట్టంపై విస్తృత విచారణ

ఐదుగురు సభ్యుల ధర్మాసనానికి బాధ్యత

రీకాల్ పిటిషన్‌పై విడిగా విచారణకు నిరాకరణ

జస్టిస్ శర్మ పదవీ విరమణపై సీజేఐ స్పష్టత



4

రేఖానాయక్ నివాసాలపై ఈడీ, విజిలెన్స్ సోదాలు

- రూ.40.96 కోట్ల సీఎంఆర్ ధాన్యం గోల్‌మాల్
- 9,639 మెట్రిక్ టన్నుల బియ్యం కొరత
- రెండు ప్రాంతాల్లో ఏకకాలంలో తనిఖీలు
- ఖానాపూర్‌లో పోలీసుల భారీ బందోబస్తు

హైదరాబాద్‌సూర్యోదయ వార్త



ఖానాపూర్ మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ నాయకురాలు రేఖానాయక్ సీఎంఆర్ (కస్టమ్ మిల్లింగ్ రైస్) వ్యవహారంలో దర్యాప్తు సంస్థల నుంచి తీవ్ర ఒత్తిడిని ఎదుర్కొంటున్నారు. సుమారు రూ.40.96 కోట్ల విలువైన ప్రభుత్వ ధాన్యం గోల్‌మాల్ వ్యవహారంపై ఈడీ, విజిలెన్స్ అధికారులు శుక్రవారం సంయుక్తంగా తనిఖీలు చేపట్టారు.



వాహనాలపై కులం పేరు కనిపిస్తే చర్యలే!

కుల గుర్తులు, పేర్లు, చిహ్నాల ప్రదర్శనపై గుజరాత్ ప్రభుత్వం నిషేధం

సంచులు మోయడంలో రేవంత్‌కు పది మార్కులు

- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్
- ఢిల్లీకి చక్కర్లు కొట్టడంలోనూ పది మార్కులు
- రేవంత్‌రెడ్డి వన్ టైమ్ వండర్ లీడర్
- తెలంగాణకు బాద్ షా కేసీఆర్

ఢిల్లీకి సంచులు మోయడంలో, ఢిల్లీ చుట్టూ చక్కర్లు కొట్టడంలో సీఎం రేవంత్‌రెడ్డికి పదికి పది మార్కులు ఇవ్వొచ్చని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఎద్దేవా చేశారు. శుక్రవారం హైదరాబాద్‌లో జరిగిన ఏబీపీ సదరన్ రైజింగ్ సమ్మిట్‌లో కేటీఆర్ పాల్గొన్నారు. తెలంగాణ రాజకీయాలు, కాంగ్రెస్ ప్రభుత్వ పాలన, పెట్టుబడులు, ఉద్యోగాలు, అవినీతి తదితర అంశాలపై మాట్లాడారు. ఇచ్చిన హామీల అమలులో మాత్రం ఆయనకు ఎలాంటి మార్కులు ఇవ్వలేమని విమర్శించారు. రేవంత్‌రెడ్డి వన్ టైమ్ వండర్ లీడర్ అని, 2028 డిసెంబర్ నాటికి ఆయన రాజకీయ ఏటీఎం గడువు ముగుస్తుందని పేర్కొన్నారు. రాహుల్ గాంధీకి రేవంత్‌రెడ్డి ఏటీఎంగా మారారని, 2028లో బీఆర్ఎస్ తిరిగి అధికారంలోకి వస్తుందని ధీమా వ్యక్తం చేశారు. రేవంత్‌రెడ్డి ఢిల్లీ పర్యటనల సంఖ్యను బట్టి పదికి పది మార్కులు ఇవ్వొచ్చని.. ఢిల్లీకి ఎన్ని సంచులు మోసుకెళ్లారనే విషయంలోనూ పూర్తి మార్కులు ఇవ్వాల్సిందేనని వ్యంగ్యంగా అన్నారు. 2015లో ఎమ్మెల్యేకు లంచం ఇవ్వడానికి ప్రయత్నించిన కేసులో ఫోరెన్సిక్, డాక్యుమెంటరీ ఆధారాలు ఉన్నాయని.. ఆ కేసు ఇంకా సుప్రీంకోర్టు పరిధిలో ఉందని ప్రస్తావించారు. అప్పట్లో ఎమ్మెల్యేకు సంచులు తీసుకెళ్లే స్థాయి నుంచి ఇప్పుడు ఢిల్లీ వరకు సంచులు తీసుకెళ్లే స్థాయికి ఎదిగారని విమర్శించారు. రాహుల్ గాంధీకి రెండు ఏటీఎం కార్డులు ఉన్నాయని.. ఒకటి రేవంత్‌రెడ్డి, మరొకటి డీకే శివకుమార్ అని పేర్కొన్నారు. ఈ రెండు ఏటీఎం కార్డుల గడువు 2028లో ముగుస్తుందని అన్నారు.



సూర్యోదయ వార్త
తెలుగు దినపత్రిక
ప్రతి అక్షరం ప్రజల కోసం...

ప్రమాద బాధితులకు అండగా ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ..

- గ్యాస్ సిలిండర్ పేలుడుతో ఇల్లు దగ్ధం..
- సర్వస్వం కోల్పోయిన కుటుంబానికి నిత్యావసర సరుకుల అందజేత...



మంగపేట. ములుగు జిల్లా. నవంబర్ 20 (సూర్యోదయ వార్త. ప్రతినిధి)

– ఆపదలో ఉన్న బాధిత కుటుంబాలకు అండగా నిలుస్తూ ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ స్వచ్ఛంద సంస్థ మానవత్వాన్ని చాటుకుంది. ములుగు జిల్లా మంగపేట మండలం రమణక్కపేట గ్రామానికి చెందిన ఇందారపు చంచు లక్ష్మి కుటుంబం గ్యాస్ సిలిండర్ పేలుడుతో జరిగిన అగ్నిప్రమాదంలో ఇల్లు దగ్ధమై సర్వస్వం కోల్పోయింది.ఈ ఘటనలో నిరాశ్రయులైన బాధిత కుటుంబాన్ని ఆదుకునేందుకు ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ జిల్లా చైర్మన్ అల్లెం అప్పయ్య ముందుకు వచ్చారు. బాధిత కుటుంబానికి వంట సరుకులతో పాటు నిత్యావసర వస్తువులను అందజేసి ఆపన్నహస్తం అందించారు.ఆపద సమయంలో బాధితులకు అండగా నిలవడం, మానవతా దృక్పథంతో సేవా కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమని స్థానికులు పేర్కొన్నారు. కష్టకాలంలో తమకు సహాయం అందించిన రెడ్‌క్రాస్ సొసైటీ ప్రతినిధులకు బాధిత కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ ఎంసీ సభ్యులు అబ్బు సతీష్, వావిలాల రవితేజ, మంగపేట మండల సీనియర్ జర్నలిస్ట్ జానపట్ల జయరాజు, గ్రామస్తులు పాల్గొన్నారు...

మొండిగుట్ట ప్రాజెక్టు పునఃప్రారంభానికి శ్రీకారం..

భూమిపూజ నిర్వహించి కొబ్బరికాయ కొట్టి పనులు ప్రారంభించిన ప్రజాప్రతినిధులు, ఇరిగేషన్ అధికారులు..



వాజేడు. ములుగు జిల్లా. నవంబర్ 20 (సూర్యోదయ వార్త. ప్రతినిధి)

– ములుగు జిల్లా వాజేడు మండల పరిధిలో ఉన్న మొండిగుట్ట ప్రాజెక్టు పునఃప్రారంభంలో భాగంగా శుక్రవారం భూమిపూజ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ పూనెం విజయబాబు, ఉపసర్పంచ్ ఆలం అనిత, ఇరిగేషన్ శాఖ ఏఈ, జేఈలు కలిసి కొబ్బరికాయ కొట్టి పనులకు శ్రీకారం చుట్టారు.గతంలో మొండిగుట్ట ప్రాజెక్టుకు రూ.720 కోట్ల నిధులు మంజూరైనట్లు సమాచారం. సుమారు 13,590 ఎకరాల విస్తీర్ణానికి సాగునీరు అందించే లక్ష్యంతో ఈ ప్రాజెక్టు చేపట్టినట్లు తెలిపారు.ఈ ప్రాజెక్టు పునఃప్రారంభంతో స్థానిక రైతుల్లో ఆశలు చిగురించాయి. ప్రాజెక్టు పనులు త్వరితగతిన పూర్తిచేసి రైతులకు సాగునీటి సౌకర్యం కల్పించాలని స్థానికులు ఆకాంక్షించారు. కార్యక్రమంలో సర్పంచ్ పూనెం విజయబాబు, ఉపసర్పంచ్ ఆలం అనిత, వార్డు సభ్యులు, ఇరిగేషన్ శాఖ ఏఈ, జేఈలు, గ్రామ పెద్దలు, తదితరులు పాల్గొన్నారు...

మల్లంపల్లి లో మహిళా సంఘం గోదాం కు భూమి పూజ..



మల్లంపల్లి. ములుగు జిల్లా. నవంబర్ 20 (సూర్యోదయ వార్త. ప్రతినిధి)

– ములుగు జిల్లా మల్లంపల్లి మండల కేంద్రంలో నూతన మహిళా సంఘం గిడ్డంగి గోదాం నిర్మాణానికి శుక్రవారం సర్పంచ్. శ్యామ్ రావు సాక్షీకంగా భూమి పూజ చేసి పనులను ప్రారంభించారు. గ్రామీణ మహిళలు స్వయం ఉపాధి రంగాల్లో రాణించాలంటే వారికి సరైన మౌలిక సదుపాయాలు కల్పించడం ఎంతో అవసరమని ఈ గోదాం నిర్మాణం పూర్తయితే మహిళా సంఘాల ఉత్పత్తులను. ధాన్యాన్ని నిలువ చేసుకోవడానికి ఎంతో వెసులుబాటు కలుగుతుందని ఆయన అన్నారు.

ఏటూరు నాగారం ఐఐటీలో షి టీమ్ అవగాహన..



- ఏటూరు నాగారం. నవంబర్ 20. (సూర్యోదయ వార్త. ములుగు ప్రతినిధి)

– ములుగు జిల్లా ఏటూరు నాగారం ప్రభుత్వ ఐఐటీలో ములుగు జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో మహిళలు. బాలికల భద్రతపై షి టీమ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈవ్ టీజింగ్ వేధింపులు. మహిళల హక్కులు. వ్యక్తిగత భద్రత. పోలీసుల సహాయం పై విద్యార్థులకు వివరించారు. ఇంపాక్ట్ యాంటీ డ్రగ్స్. మోటివేషన్ స్పీకర్ మహమ్మద్ సాదిక్ మారకద్రవ్యాలు. చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని సూచించారు. ట్రైనింగ్ ఆఫీసర్ బి యాదగిరి . ఐటిఐ సిబ్బంది పాల్గొన్నారు.

చర్ల మండల కేంద్రంగా ప్రభుత్వ డిగ్రీ కళాశాలను తక్షణమే ఏర్పాటు చేయాలి

-విద్యార్థి రక్షణ సంఘం డివిజన్ అధ్యక్షులు బోయిళ్ల సాంబశివరావు





చర్ల. 2026,నవంబర్ 20,సూర్యోదయవార్త న్యూస్ :

చర్ల ప్రభుత్వ జూనియర్ కళాశాలను విద్యార్థి రక్షణ సంఘం నాయకులు సందర్శించారు.ఈ సందర్భంగా సంఘం డివిజన్ అధ్యక్షులు బోయిళ్ల సాంబశివరావు మాట్లాడుతూ ప్రభుత్వం ఇంటర్మీడియట్ విద్యార్థులకు కల్పిస్తున్న సదుపాయాలను సద్వినియోగం చేసుకుంటూ క్రమం తప్పకుండా కళాశాలకు హాజరై ఉన్నత లక్ష్యాలను సాధించాలని సూచించారు .వెంకటాపురం,వాజేడు,చర్ల, దుమ్ముగూడెం మండలాల్లో ప్రభుత్వ డిగ్రీ కళాశాల లేకపోవడంతో ఇంటర్మీడియట్ పూర్తయిన అనంతరం అనేకమంది విద్యార్థులు ఉన్నత విద్యకు దూరమవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఏజెన్సీ ప్రాంత విద్యార్థులకు ఉన్నత విద్య అందుబాటులో ఉండాలంటే చర్ల మండల కేంద్రంగా ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయడం అత్యవసరమని అన్నారు. ఏళ్ల తరబడి విద్యార్థులు, ప్రజలు డిగ్రీ కళాశాల కోసం పోరాటం చేస్తున్నప్పటికీ పాలకుల నుంచి సరైన స్పందన రావడం లేదన్నారు.ఎన్నికల సమయంలో రాజకీయ పార్టీలు డిగ్రీ కళాశాల ఏర్పాటు చేస్తామని హామీలు ఇచ్చి, అధికారంలోకి వచ్చిన తర్వాత వాటిని విస్మరిస్తున్నాయని విమర్శించారు.గత ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ సైతం ఇచ్చిన హామీని ఇప్పటివరకు నెరవేర్చలేదని పేర్కొన్నారు.ప్రజా ప్రభుత్వంగా చెప్పుకుంటున్న కాంగ్రెస్ ప్రభుత్వం తక్షణమే స్పందించి చర్లలో ప్రభుత్వ డిగ్రీ కళాశాలను ఏర్పాటు చేసి విద్యార్థుల భవిష్యత్తుకు బాటలు వేయాలని కోరారు. లేనిపక్షంలో విద్యార్థులను, ప్రజలను,మేధావులను ఐక్యం చేసి పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు రుద్ర,ప్రశాంత్, గోవింద్,కృపాకర్, విద్యార్థులు పాల్గొన్నారు.

బ్రాహ్మణపల్లిలో సిసి రోడ్డు పనులు ప్రారంభం..

యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు బాడిషా ఆదినారాయణ.



మంగపేట. ములుగు జిల్లా. నవంబర్ 20 (సూర్యోదయ వార్త.)

తెలంగాణ రాష్ట్ర మంత్రి డాక్టర్ ధనసరి అనసూయ సీతక్క ముందుచూపు,ప్రత్యేక చొరవతో ములుగు జిల్లాను అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్తున్నారని దీనిలో భాగంగానేమంగపేట మండల కేంద్రంలోని బ్రాహ్మణపల్లి గ్రామంలో ఎస్టి ఎస్డిఎఫ్ నిధుల ద్వారా అంతర్గత సీసీ రోడ్ల నిర్మాణానికి 60 లక్షల రూపాయలు ఎస్టీ సబ్‌ప్లాన్ ద్వారా మంజూరు కావడంతో అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టినట్లు తెలిపారు.ఇందులో భాగంగా బ్రాహ్మణపల్లి గ్రామంలో సీసీ రోడ్డు నిర్మాణ పనులను మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు బాడిషా ఆదినారాయణ పార్టీ నాయకులతో కలిసి కొబ్బరి కాయ కొట్టి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,గ్రామాల్లో అంతర్గత సీసీ రోడ్లు,డ్రైనేజీ వంటి మౌలిక వసతుల కొరత లేకుండా చేయాలన్నదే మంత్రి సీతక్క లక్ష్యమని అన్నారు. గ్రామాలు అభివృద్ధి చెందితేనే దేశం అభివృద్ధి చెందుతుందనే దృఢ సంకల్పంతో మంగపేట మండలానికి అన్ని శాఖల ద్వారా అధిక మొత్తంలో నిధులు కేటాయిస్తూ అభివృద్ధి కార్యక్రమాలను ముందుకు తీసుకెళ్తున్నారని పేర్కొన్నారు. మంగపేట మండల అభివృద్ధికి ప్రత్యేక శ్రద్ధ చూపుతూ,ప్రజల అవసరాలను గుర్తించి నిధులు మంజూరు చేస్తున్న మంత్రి డాక్టర్ ధనసరి అనసూయ సీతక్క ఈ సందర్భంగా ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ సున్నం ఆనందం సదాలక్ష్మి,సింగిల్ విండో డైరెక్టర్ గంట రామారావు,కాంగ్రెస్ నాయకులు ఎదల్ల భీమరాజు,కంతి శ్రీను,సోయం ఈశ్వర్,మొడెం శివశంకర్,సున్నం రవి,యూత్ నాయకులు మహిళలు పాల్గొన్నారు..

బొల్లారం గ్రామంలో స్వచ్ఛ భారత్..

కాఫెడ్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో కార్యక్రమాలు..





వాజేడు. ములుగు జిల్లా. నవంబర్ 20 (సూర్యోదయ వార్త.)

– ములుగు జిల్లా వాజేడు మండల కేంద్రంలోనీ బొల్లారం గ్రామంలో శుక్రవారం కాపేడు స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో యువతి,యువకులతో ఆ గ్రామంలో ఉన్న వీధిలో స్వచ్ఛభారత్ కార్యక్రమం ఆయా గ్రామస్తులు అందరూ కలిసి ఆ గ్రామం వీధిలో పరిశుభ్రత అనే నినాదంతో యువతీ యువకులు అందరూ కలిసి స్వచ్ఛందంగా పిచ్చి మొక్కలు, వీధుల్లో పొదలుగా ఉన్నటువంటి చెట్లను అందరూ కలిసి పరిశుభ్రంగా చేసుకోవడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బ్రదర్ కాఫీడ్ సంస్థ డైరెక్టర్ లుర్డ్ రాజు ఈ స్వచ్ఛభారత కార్యక్రమానికి హాజరయ్యారు.. ఈ స్వచ్ఛభారత్ కార్యక్రమానికి మీ గ్రామంలో ఉన్నటువంటి మీ వీధిలో ఉన్నటువంటి పిచ్చి చెట్లు, రోడ్డు వైపులా ముళ్ళ చెట్లు, అందరూ కలిసి చేయటం అనేది మన గ్రామ యొక్క పరిశుభ్రత మన బాధ్యత, అని మాట్లాడం జరిగింది . ఈ కార్యక్రమం అనేది ప్రతి నెల అందరూ కలిసి ప్రతి వీధిలో ఒక గంట కేటాయించాలని విజ్ఞప్తి చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి స్కూల్ టీచర్, వాజేడు వెంకటాపురం మండల కోఆర్డినేటర్లు గొంది హనుమంతు, గొంది కామేశ్వరరావు, వాజేడు యానిమేటర్స్ భాస్కర్, రమాదేవి, స్వరూప, ప్రసాదు, దీప, గ్రామంలో యువతి,యువకులు గ్రామ పెద్దలు పాల్గొనడం జరిగింది..

మానవత్వానికి మారుపేరు మంత్రి సీతక్క..

- బాధితుల సంక్షేమానికి మరో ముందడుగు!
- ఎయిడ్స్, సికిల్ సెల్, డయాలసిస్ బాధితులకు కొత్త పెన్షన్లు అందించే దిశగా కృషి:
- ఏటూరునాగారం కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు దేవులపల్లి విజయ్ కుమార్,



ఏటూరునాగారం , ములుగు జిల్లా నవంబర్ 20:- (సూర్యోదయ వార్త. ములుగు ప్రతినిధి)

– నిరుపేదలు, దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్న అభాగ్యుల జీవితాల్లో వెలుగులు నింపడమే లక్ష్యంగా మానవతా దృక్పథంతో పనిచేస్తున్న మంత్రి డాక్టర్ ధనసరి అనసూయ (సీతక్క) , కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వానికి మండల పార్టీ అధ్యక్షులు దేవులపల్లి విజయ్ కుమార్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఎయిడ్స్, సికిల్ సెల్, డయాలసిస్ వంటి దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతూ ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న వారికి కొత్త పెన్షన్లు మంజూరు చేసే దిశగా ప్రభుత్వం సానుకూలంగా స్పందించి శుభవార్త అందించడం హర్షణీయమని పేర్కొన్నారు. బాధితుల సమస్యలను మంత్రి సీతక్క దృష్టికి తీసుకెళ్లగా, ఆమె వెంటనే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లి వారికి పెన్షన్లు అందేలా కృషి చేయడం అభినందనీయమన్నా గతంలో తలసేమియా, సికిల్ సెల్ వంటి వ్యాధులతో బాధపడుతున్న వారి సమస్యలను సైతం మంత్రి దృష్టికి తీసుకెళ్లినప్పుడు వెంటనే స్పందించి పెన్షన్లు అందేలా చర్యలు తీసుకున్నారని గుర్తుచేశారు.అదేవిధంగా రాష్ట్రవ్యాప్తంగా కొత్తగా 4.67 లక్షల పెన్షన్లు మంజూరు చేయడం కాంగ్రెస్ ప్రభుత్వ ప్రజా సంక్షేమ పాలనకు నిదర్శనమని కొనియాడారు. అనారోగ్యంతో బాధపడుతూ జీవనోపాధి కోసం ఇబ్బందులు పడుతున్న బాధిత కుటుంబాలకు ఈ పెన్షన్లు ఎంతో అండగా నిలుస్తాయని తెలిపారు.బాధితుల కన్నీళ్లు తుడుస్తూ, పేదల జీవితాల్లో భరోసా నింపుతున్న మంత్రి సీతక్క కి , ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి , కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వానికి బాధితుల తరఫున హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నామని దేవులపల్లి విజయ్ కుమార్ పేర్కొన్నారు...

పేదింట సొంతింటి కల సాకారం..

- ఇందిరమ్మ ఇంట్లో ఆనందాల సందడి!
- చిన్నబోయినపల్లిలో నూతన గృహప్రవేశ వేడుకలో పాల్గొని నూతన వస్త్రాలు అందించిన కాంగ్రెస్ నాయకులు..



ఏటూరునాగారం, ములుగు జిల్లా నవంబర్ 20:..-

(సూర్యోదయ వార్త. ములుగు ప్రతినిధి)

– ఇల్లు ప్రతి పేద కుటుంబం కల.. ఆ కలను సాకారం చేస్తూ ఇందిరమ్మ ఇళ్ల పథకం పేదల జీవితాల్లో కొత్త వెలుగులు నింపుతోంది. ఈ క్రమంలో ఏటూరునాగారం మండలం చిన్నబోయినపల్లి గ్రామానికి చెందిన నీలం శ్రీనివాస్ -- లలిత దంపతుల ఇందిరమ్మ నూతన గృహప్రవేశ వేడుకలో కాంగ్రెస్ నాయకులు పాల్గొని, నూతన వస్త్రాలు అందించి దంపతులకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు.తెలంగాణ రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ ధనసరి అనసూయ (సీతక్క) , ములుగు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పైడాకుల అశోక్ , మండల పార్టీ అధ్యక్షులు దేవులపల్లి విజయ్ కుమార్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమానికి పాల్గొన్నారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. పేదల సొంతింటి కలను నిజం చేయడమే ఇందిరమ్మ ఇళ్ల పథకం లక్ష్యమని, ప్రతి పేద కుటుంబానికి ఆత్మగౌరవంతో కూడిన నివాసం కల్పించాలనే సంకల్పంతో ప్రభుత్వం ముందుకు సాగుతోందని పేర్కొన్నారు. నూతన గృహప్రవేశం చేసుకున్న శ్రీనివాస్ -- లలిత దంపతుల కుటుంబంలో సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలు, అష్టైశ్వర్యాలు వెల్లివిరియాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి గుండ్ల దేవేందర్, జిల్లా మైనార్టీ అధ్యక్షులు ఎండి. తాజుద్దీన్, టౌన్ అధ్యక్షులు కే.రంజిత్ కుమార్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ చేల వినయ్ కుమార్, మండల ఉపాధ్యక్షులు తూర్పాటి కుమారస్వామి, గ్రామ కమిటీ అధ్యక్షులు బైరెడ్డి మల్లారెడ్డి, క్లస్టర్ ఇంచార్జి కుంభం రాజేష్, సోమయ్య, సర్దార్, డింపుల్, రేగ నర్సక్క తదితరులు పాల్గొన్నారు...



విద్యార్థులకు యూనిఫామ్స్ పంపిణీ చేసిన సర్పంచ్ శోభారాణి

పినపాక, నవంబర్ 20(సూర్యోదయం న్యూస్)

ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య అందుతోందని అమరారం గ్రామ సర్పంచ్ శోభారాణి అన్నారు. గురువారం పినపాక మండలం అమరారం గ్రామంలోని ఎంపీయూపీఎస్ పాఠశాల విద్యార్థులకు ప్రభుత్వం తరఫున అందించిన స్కూల్ యూనిఫామ్స్‌ను ఆమె పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ విద్యార్థుల సంక్షేమం, విద్యాభివృద్ధికి ప్రభుత్వం ప్రాధాన్యతనిస్తోందని తెలిపారు. గ్రామపంచాయతీ తరఫున కూడా పాఠశాల అభివృద్ధికి, విద్యార్థులకు అవసరమైన సహకారం అందిస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు లచ్చు, గ్రామ ఉప సర్పంచ్ సోయం సరస్వతి, గ్రామస్తులు పాల్గొన్నారు.

మారుమూల గ్రామాలకు ఆర్టీసీ బస్సులు..



ములుగు. నవంబర్ 20- (సూర్యోదయ వార్త)

ములుగు జిల్లాలోని మారుమూల గ్రామాలకు ఆర్టీసీ బస్సులు అందుబాటులోకి వచ్చాయి. మంత్రి సీతక్క ఆదేశాలతో జిల్లాలోని పలు మండలాల గ్రామాలకు బస్సు సౌకర్యం కల్పించారు. వినేపద్యంలో రాష్ట్ర ఆర్టిఏ డైరెక్టర్ వసంత శ్రీనివాస్ యాదవ్ ఉమ్మడి వరంగల్ ఆర్టీసీ ఆర్ఎం భవాని ప్రసాద్ ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఏజెన్సీ గ్రామీణ ప్రాంతాల ప్రజలు రవాణా కష్టాలు తీర్చేందుకు సహకరించినందుకు కృతజ్ఞతలు తెలిపారు.

విద్యా ప్రమాణాలపై ప్రత్యేక శ్రద్ధ చూపాలి..

ఏటూరునాగారం ఐటీడీఏ పీవో. లెనిన్ వ త్సల్ టోప్పో..



తాడ్వాయి . నవంబర్ 20. (సూర్యోదయ వార్త. ములుగు ప్రదనది)

ములుగు జిల్లా తాడ్వాయి మండలం మేడారం బాలికల ఆశ్రమ ఊరట్టం ఆశ్రమ పాఠశాలను ఐటీడీఏ పీవో లెనిన్ వచల్ టోప్పో ఆకస్మికంగా తనిఖీ చేశారు. విద్యార్థుల బ్యాంకు ఖాతాలు. ఆధార్ నమోదు ప్రక్రియను పరిశీలించి. పెండింగ్ పనులు త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు. మైండ్ స్పార్క్ డిజిటల్ తరగతులను పరిశీలించి విద్యార్థుల చదవడం రాయడం. నైపుణ్యాలను మెరుగుపరిచేందుకు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ఉపాధ్యాయులకు సూచించారు.

ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం ప్రారంభం.

ములుగు జిల్లా కలెక్టర్.బోర్క డే హేమంత్ సహదేవరావు.

ముఖ్య అతిథిగా హాజరుకానున్న. రాష్ట్రమంత్రి. సీతక్క. ఎంపీ బలరాం నాయక్.

ములుగు. నవంబర్ 20. (సూర్యోదయ వార్త. ములుగు ప్రతినిధి)



ములుగు జిల్లా ఇంచర్ల రైతు వేదికలో శనివారం మధ్యాహ్నం 2 గంటలకు ఇందిరమ్మ కుటుంబం జీవిత బీమా పథకాన్ని ప్రారంభించనున్నట్లు కలెక్టర్. బోర్క డే హేమంత్ సహదేవరావు తెలిపారు. తెలంగాణ రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ. శ్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి. ధనసరి అనసూయ సీతక్క ఎంపీ బలరాం నాయక్. హాజరుకానున్నారు. ఈ పథకం ద్వారా అర్హులైన కుటుంబాలకు రూ. 5 లక్షల జీవిత బీమా కల్పించనున్నారు. 18 నుంచి 59 ఏళ్ల వయసు కలిగిన ఉపాధి పొందే కుటుంబ సభ్యులకు నిబంధన ప్రకారం పథకం వర్తిస్తుందని కలెక్టర్ పేర్కొన్నారు.

చిన్నబోయినపల్లికి .. రూ.75 లక్షలతో సీసీ రోడ్ల నిర్మాణానికి శ్రీకారం!.

గ్రామీణ మౌలిక సదుపాయాల కల్పనకు మంత్రి సీతక్క పెద్దపీట.

ఏటూరునాగారం, నవంబర్ 20:- (సూర్యోదయ వార్త. ములుగు ప్రతినిధి)

గ్రామాల అభివృద్ధే లక్ష్యంగా ప్రజా సంక్షేమానికి పెద్దపీట వేస్తున్న మంత్రి డాక్టర్ ధనసరి అనసూయ (సీతక్క) ప్రత్యేక చొరవతో ఏటూరునాగారం మండలం చిన్నబోయినపల్లి గ్రామానికి ఎస్టీ సబ్‌ప్లాన్ నిధుల నుంచి రూ.75 లక్షలు మంజూరయ్యాయి. ఈ నిధులతో గ్రామంలోని అంతర్గత సీసీ రోడ్ల నిర్మాణ పనులను శుక్రవారం ఘనంగా ప్రారంభించారు. ములుగు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పైడాకుల అశోక్ , మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దేవులపల్లి విజయ్ కుమార్ ఆధ్వర్యంలో పనులకు శ్రీకారం చుట్టారు. ఈ రోడ్ల నిర్మాణంతో గ్రామంలోని అంతర్గత



రహదారులు మెరుగుపడి, ప్రజలకు రాకపోకల సౌకర్యం కలగడంతో పాటు వర్షాకాలంలో ఎదురయ్యే ఇబ్బందులు తగ్గనున్నాయి.గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి, ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాల కల్పనే లక్ష్యంగా మంత్రి సీతక్క నిధులు మంజూరు చేయడంపై గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తూ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఇచ్చిన హామీలను అభివృద్ధి పనుల రూపంలో అమలు చేస్తూ ప్రజల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తోందని నాయకులు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ములుగు జిల్లా ప్రధాన కార్యదర్శి గుడ్ల దేవేందర్, జిల్లా మైనారిటీ అధ్యక్షులు ఎం.డి. తాజుద్దీన్, జిల్లా సీనియర్ నాయకులు వావిలాల చిన్న ఎల్లయ్య, ఏటూరునాగారం టౌన్ అధ్యక్షులు కే. రంజిత్ కుమార్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ చేలా వినయ్, మండల యూత్ అధ్యక్షులు గంటా కృష్ణారెడ్డి (ఠాగూర్), మండల ఎస్టీ సెల్ అధ్యక్షులు పోలెబోయిన గోపాల్, గ్రామ కమిటీ అధ్యక్షులు బైరెడ్డి మల్లారెడ్డి, క్లస్టర్ ఇంచార్జి కుంభం రాజేష్, గ్రామ సీనియర్ నాయకులు సోమయ్య, మౌలానా, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు..

గిరిజన గురుకుల భవన నిర్మాణానికి స్థలం కేటాయించాలని వినతి..

ఏటూరు నాగారం. నవంబర్ 20. (సూర్యోదయ వార్త. ములుగు ప్రతినిధి)

ములుగు జిల్లా వెంకటాపురం మండలంలో గిరిజన గురుకుల బాలికల పాఠశాల మరియు కళాశాల సాంక్షన్ చేసినారు.భావన నిర్మాణం కోసం స్థలం రామచంద్రపురం గ్రామంలో 38 సర్వే నోబర్లో 12ఎకారాల 13 గుంటల భూమిని గ్రామపంచాయతీ సర్పంచ్ పదం సుశీల అధ్యక్షతన పీసా గ్రామసభ తీర్మానం చేసి, ఐ టి డి ఏ,పీఓ, ఏటూరు నాగారం కు ఆదివాసి హక్కుల పోరాట సమితి తుడుందెబ్బ, ఆదివాసి భూమిపుత్ర సంఘం, ఆధ్వర్యంలో వినతి పత్రం సమర్పించడం జరిగింది. గిరిజన బాలికల గురుకుల పాఠశాల – కళాశాలకు భవన నిర్మాణం లేక ఐదు సంవత్సరాల నుండి తాత్కాలికంగా అద్దె భవనంలో వాజేడు మండలంలో మూడు సంవత్సరాలు, ఎటునాగారం మండలంలో ఒక సంవత్సరం పాటు విద్యా బోధన చేస్తున్నారు. బాలికలు విద్యార్థులు, ఉపాధ్యాయులు, లెక్చరర్స్ అనేక ఇబ్బందులు ఎదుర్కొంటూ విద్య బోధన చేస్తున్నరు.కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా పాలన ప్రభుత్వం స్పందించి గిరిజన బాలికల పాఠశాల మరియు కళాశాల నూతన భవన



నిర్మాణంకు బడ్జెట్ కేటాయించి త్వరితగతిన పూర్తిచేయాలని ప్రభుత్వాని విజ్ఞప్తి చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో తుడుం దెబ్బ జాతీయ ఉపాధ్యక్షులు యాసం రాజు ,రాష్ట్ర కార్యదర్శి పాయం జానకి రమణ , వట్టం జనార్ధన్, ఆదివాసి అడ్వకేట్ చింత సమ్మయ్య, ఆదివాసి భూమిపుత్ర సంఘం రాష్ట్ర అధ్యక్షులు పూణే రామచందర్,ములుగు జిల్లా అధ్యక్షులు సిద్ధబోయిన సర్వేశ్వరరావు, ఉపాధ్యక్షులు చింత సోమరాజు, కార్యదర్శి కూచింటి చిరంజీవి, తాటి నీలాద్రి, మండల అధ్యక్షులు కనితి వెంకటకృష్ణ, ప్రధాన కార్యదర్శి చాప లక్ష్మణ్ ఉపాధ్యక్షులు వాసం సంతోష్, తదితరులు పాల్గొన్నారు..

ఏఐ దుర్వినియోగంపై చిరంజీవి ఫైర్... కేంద్ర హోంమంత్రికి లేఖ

కృత్రిమ మేధ (ఏఐ) సాంకేతికత దుర్వినియోగం, డీప్‌ఫేక్‌లు, మార్ఫింగ్, వాయిస్ క్లోనింగ్ వంటి చర్యలతో వ్యక్తుల వ్యక్తిగత జీవితాలు, ప్రతిష్ఠకు భంగం కలుగుతున్న నేపథ్యంలో వీటిని అరికట్టేందుకు కఠిన చట్టాలు తీసుకురావాలని ప్రముఖ సినీనటుడు చిరంజీవి కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. ఈ మేరకు కేంద్ర హోంమంత్రి అమిత్ షాకు చిరంజీవి రాసిన లేఖను కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ద్వారా ఆయనకు వ్యక్తిగతంగా అందజేశారు. ఇటీవల అమిత్ షా హైదరాబాద్ పర్యటన సందర్భంగా ఏఐ దుర్వినియోగం వల్ల సినీ ప్రముఖులు, సామాన్య ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను చిరంజీవి వివరించారు. కళాకారులు దశాబ్దాల పాటు కష్టపడి సంపాదించుకున్న పేరు, ప్రతిష్ఠలను వారి అనుమతి లేకుండానే ముఖం, గొంతు, చిత్రాలు, సృజనాత్మక పనులను డిజిటల్ రూపంలో పునఃసృష్టించడం ద్వారా దెబ్బతీస్తున్నారని లేఖలో ఆవేదన వ్యక్తం చేశారు.

మానసిక వేధింపులు

ఇలాంటి చర్యల వల్ల కళాకారులు వ్యక్తిగతంగా, వృత్తిపరంగా, ఆర్థికంగా నష్టపోవడమే కాకుండా మానసిక వేధింపులకు గురవుతున్నారని చిరంజీవి పేర్కొన్నారు. చేయని తప్పులకు సమాజంలో విశ్వసనీయత కోల్పోయే ప్రమాదం ఉందని వివరించారు. ఏఐ ద్వారా వ్యక్తుల ముఖాలు, గొంతులు, రూపాలు, ప్రదర్శనలను వారి అనుమతి లేకుండా వాణిజ్య ప్రయోజనాలకు లేదా తప్పుడు ఉద్దేశాలతో వినియోగించకుండా చట్టపరమైన రక్షణ



కల్పించాలని కోరారు. డిజిటల్ రూపంలో వ్యక్తుల గుర్తింపును సృష్టించడం, మార్పులు చేయడం వంటి చర్యలకు ముందస్తు సమాచారం లేదా సంబంధిత వ్యక్తుల సమ్మతి తప్పనిసరి చేయాలని సూచించారు. దురుద్దేశపూర్వకంగా డీప్‌ఫేక్ కంటెంట్ సృష్టించడం, ప్రచారం చేయడం, ఇతరుల్లా నటించడం, పరువునష్టం కలిగించే కంటెంట్‌ను వినియోగించడం వంటి చర్యలకు నేర తీవ్రతను బట్టి సివిల్, క్రిమినల్ చట్టాల కింద కఠిన శిక్షలు విధించాలని విజ్ఞప్తి చేశారు. అక్రమంగా సృష్టించిన కంటెంట్‌పై ఫిర్యాదులు స్వీకరించేందుకు వ్యవస్థలను బలోపేతం చేయడంతో పాటు, హానికరమైన కంటెంట్‌ను తక్షణమే తొలగించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. సినీ, టెలివిజన్ కళాకారులు, సాంకేతిక నిపుణులు, సృజనాత్మక రంగాల్లో పనిచేసే వ్యక్తుల మేధోసంపత్తి హక్కులు, ఆర్థిక ప్రయోజనాలకు రక్షణ కల్పించాలని సూచించారు.

పరిస్థితులకు అనుగుణంగా అమలు

డీప్‌ఫేక్ దుర్వినియోగంపై వచ్చే ఫిర్యాదుల పరిష్కారానికి ప్రత్యేక వ్యవస్థను ఏర్పాటు చేయాలని చిరంజీవ కోరారు. ఏఐ దుర్వినియోగానికి పాల్పడే వ్యక్తులతో పాటు, అలాంటి కార్యకలాపాలకు పరోక్షంగా సహకరించే డిజిటల్ ప్లాట్‌ఫామ్‌లు, సర్వీస్ ప్రొవైడర్లు, ఏఐ టూల్స్ నిర్వాహకుల బాధ్యతను కూడా నిర్ధారించాలని పేర్కొన్నారు. తగిన నియంత్రణలు పాటించని సంస్థలపై జరిమానాలు, శిక్షలు విధించేలా నిబంధనలు రూపొందించాలని సూచించారు. సమగ్ర నియంత్రణ విధానం రూపొందించే ముందు ఫిల్మ్ ఛాంబర్లు, టెలివిజన్ సంస్థలు, నటీనటుల సంఘాలు, నిర్మాతలు, సాంకేతిక, న్యాయ నిపుణులతో సంప్రదింపులు జరపాలని కోరారు. ఇతర దేశాల్లో అమలవుతున్న ఉత్తమ విధానాలను అధ్యయనం చేసి భారత పరిస్థితులకు అనుగుణంగా అమలు చేయాలని విజ్ఞప్తి చేశారు.

కఠిన చట్టం తీసుకొచ్చేందుకు..

చిరంజీవి లేఖపై కేంద్ర హోంమంత్రి అమిత్ షా సానుకూలంగా స్పందించారు. ఏఐ, డీప్‌ఫేక్ సాంకేతికత దుర్వినియోగాన్ని అరికట్టే విషయంలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలోని కేంద్ర ప్రభుత్వం తీవ్రంగా దృష్టి సారించిందని తెలిపారు. సాంకేతిక అభివృద్ధికి అనుగుణంగా వ్యక్తుల హక్కులు, వ్యక్తిగత గోప్యత, గౌరవానికి భంగం కలగకుండా అవసరమైన చర్యలు తీసుకోవడానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని, ఈ దిశగా కఠిన చర్యలకు వీలుగా ప్రత్యేక చట్టం తీసుకురానున్నట్లు వెల్లడించారు.

మెడికల్ టూరిజం హబ్‌గా హైదరాబాద్.. ప్రపంచానికి తెలంగాణ ఆదర్శం!

ఆరోగ్య రంగంలో తెలంగాణను ప్రపంచానికి ఆదర్శంగా తీర్చిదిద్దడమే ప్రభుత్వ లక్ష్యమని ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ అన్నారు. ఈ లక్ష్య సాధనలో ప్రభుత్వ, ప్రైవేటు వైద్యులు, హాస్పిటళ్ల యాజమాన్యాలు భాగస్వాములు కావాలని పిలుపు నిచ్చారు. అంతర్జాతీయ స్థాయిలో హైదరాబాద్‌కు ఉన్న వైద్యరంగ సామర్థ్యాన్ని మరింత విస్తరించి, మెడికల్ టూరిజంలో నగరాన్ని గ్లోబల్ హబ్‌గా అభివృద్ధి చేయాలని ఆకాంక్షించారు. సెక్రటేరియట్‌లో గురువారం నిర్వహించిన గ్లోబల్ సమ్మిట్ హెల్త్ కేర్ ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ సమావేశంలో మంత్రి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రభుత్వ, ప్రైవేటు ఆరోగ్య రంగాల్లో వస్తున్న మార్పులు, తెలంగాణలో వైద్య సేవల విస్తరణ, మెడికల్ టూరిజం అభివృద్ధి, వైద్య విద్య, నైపుణ్యాల పెంపు తదితర అంశాలపై చర్చించారు. తెలంగాణలో ప్రభుత్వ, ప్రైవేటు రంగాల్లో ప్రపంచస్థాయి వైద్య నిపుణులు, అత్యాధునిక వైద్య సదుపాయాలు అందుబాటులో ఉన్నాయని ఈ సందర్భంగా మంత్రి తెలిపారు. వీటిని సమన్వయం చేసుకుంటూ అంతర్జాతీయ స్థాయిలో రాష్ట్రానికి ప్రత్యేక గుర్తింపు తీసుకురావాల్సిన అవసరం ఉందన్నారు. తెలంగాణ అభివృద్ధి లక్ష్యంగా నిర్వహిస్తున్న గ్లోబల్ సమ్మిట్‌లో హెల్త్‌కేర్ రంగ ప్రతినిధులంతా భాగస్వాములై విజయవంతం చేయాలని కోరారు.

ప్రభుత్వ హాస్పిటళ్లలోనూ మెడికల్ టూరిజం సేవలు

మెడికల్ టూరిజం అభివృద్ధికి ప్రైవేటు రంగంతోపాటు ప్రభుత్వ హాస్పిటళ్లలోనూ ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నట్లు మంత్రి వెల్లడించారు. సనత్‌నగర్‌లోని డాక్టర్ మర్రి చెన్నారెడ్డి టిమ్స్, నిమ్స్, అల్వాల్ టిమ్స్, కొత్తపేట టిమ్స్‌లలో ఇంటర్నేషనల్ మెడికల్ టూరిజం వార్డులను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వ, ప్రైవేటు హాస్పిటళ్లలో ఉన్న అత్యుత్తమ వైద్య నైపుణ్యాలు, మౌలిక సదుపాయాలను సమర్థంగా వినియోగించుకోవడం ద్వారా విదేశీ రోగులకు కూడా నాణ్యమైన వైద్య సేవలు అందించవచ్చన్నారు. ఇందుకోసం ప్రభుత్వ, ప్రైవేటు రంగాలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. మెడికల్ టూరిజం అభివృద్ధి కోసం ఆరోగ్యశాఖలో ప్రత్యేక విభాగాన్ని ఏర్పాటు చేయాలని సమావేశంలో పాల్గొన్న డాక్టర్లు మంత్రిని కోరారు. దీనిపై మంత్రి సానుకూలంగా స్పందించారు. అంతర్జాతీయ రోగులకు అవసరమైన సేవలు, సమన్వయం, ఇతర సదుపాయాలను ఒకే వ్యవస్థ ద్వారా అందించే దిశగా చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడ్డారు. ప్రభుత్వ వైద్య సేవలను మరింత బలోపేతం చేసేందుకు తమ వంతు సహకారం అందిస్తామని కొందరు ప్రైవేటు హాస్పిటళ్ల డాక్టర్లు తెలిపారు. కేన్సర్ చికిత్సను జిల్లా స్థాయిలోనే అందుబాటులోకి తీసుకొచ్చేందుకు ప్రతి జిల్లాలో కీమోథెరపీ సెంటర్లు ఏర్పాటు చేయడాన్ని, డయాలసిస్ సెంటర్ల నెట్‌వర్క్‌ను విస్తరిస్తూ కిడ్నీ రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు ప్రభుత్వం చేస్తున్న కృషిని డాక్టర్లు ప్రశంసించారు.

ఎమోషన్‌కు ప్రేక్షకులు కనెక్ట్ అవుతారు!



నరేష్ విజయ కృష్ణ, అనుపమ పరమేశ్వరన్, తరుణ్ భాస్కర్, రాజ్ వెడ్స్ రాంబాయి ఫేమ్ అఖిల్ ఉద్దెమారి ప్రధాన పాత్రల్లో నటించిన సినిమా 'క్రేజీ కల్యాణం'. యారో సినిమాస్ బ్యానర్ పై ప్రొడక్షన్ నెం. 2గా బూసం జగన్ మోహన్ రెడ్డి నిర్మిస్తున్నారు. బద్రప్ప గాజుల దర్శకుడు. దసరా పండుగ సందర్భంగా ఈ నెల 16న ఈ సినిమా రిలీజ్ కు వస్తోంది. సోమవారం నటుడు నరేష్ విజయ కృష్ణ మీడియాతో పలు విశేషాలను షేర్ చేసుకున్నారు. ఇది హానెస్ట్ ఎంటర్టైనర్. బద్రప్ప, జగన్ మోహన్ రెడ్డి ఈ తరం దర్శక, నిర్మాతలు. దసరా పండుగ తెలుగు ప్రజలకు పెద్ద పండుగ. ఈ పండుగకు ఈ సినిమాను థియేటర్స్ లో బాగా ఎంజాయ్ చేస్తారు. ఈ సినిమా నాలుగు స్తంభాలాట లాంటిది. నేను, తరుణ్ భాస్కర్, అనుపమ, అఖిల్.. ఈ నలుగురి క్యారెక్టర్స్ నాలుగు ఫిల్లర్స్ లాంటివి. అందులో నా పాత్రకు ఇంకొంత ప్రాధాన్యత ఎక్కువగా ఉంటుంది. ఒక ఊరిలో మధ్య తరగతి కుటుంబంలో జరిగే కథ ఇది. తల్లి దండ్రులకు పిల్లలకు మధ్య జరిగే ఎమోషనల్ స్ట్రగుల్ ఈ మూవీలో ప్రధానాంశం. ఈ ఎమోషన్ కు ప్రేక్షకులు బాగా కనెక్ట్ అవుతారు. డైరెక్టర్ బద్రప్పను నేను కె విశ్వ నాథ్తో పోల్చాను. ఎందుకంటే ఆయన తన సినిమాల్లో నేటివిటీకి దూరంగా వెళ్లకుండా కొత్త దారిలో కథ చెబుతూ, పాత్రలకు ఒక కొత్త అర్థాన్నిస్తూ సినిమా రూపొందిస్తారు. ఆ పాత్రలకు ఒక మంచి ముగింపు ఇస్తారు. బద్రప్ప కూడా అలాగే చేశా డు. ఇలాంటి సినిమాలు అరుదుగా వస్తుంటాయి. నా పాత్రలో ఎమోషన్ తో పాటు ఫన్ ఉంటుంది. తరుణ్ భాస్కర్ చేసిన బాలరాజు పాత్ర ప్రతి ఊరిలో ఉంటుంది. ఊరిలో ఉండే ప్రతి మిడిల్ క్లాస్ అమ్మాయిని అను పమ పాత్ర ప్రతిబింబిస్తుంది.అలాగే అఖిల్ మంచి రోల్ చేశాడు.

అలియాస్ రుక్మిణిలో హీరోయిన్‌గా బాలీవుడ్ బ్యూటీ...!



నేచురల్ స్టార్ నాని నిర్మాణంలో.. నితిన్ హీరోగా చేస్తున్న క్రేజీ ప్రాజెక్టు 'అలియాస్ రుక్మిణి'. ఈ సినిమాలో రుక్మిణి పాత్రలో ఏ హీరోయిన్ నటిస్తుందా అనే సస్పెన్స్‌కు తాజాగా తెర దించారు మేకర్స్. ఇందులో నితిన్ సరసన హీరోయిన్‌గా బాలీవుడ్ ప్రముఖ నిర్మాత సాజిత్ నాడియాడ్‌వాలా మేనకోడలు ఆఫియా సయ్యద్ నటిస్తున్నట్లు ప్రకటించారు. ఈ మేరకు ఓస్పెషల్ గ్లింప్ చేస్తూ.. 'కృష్ణుడి ప్రాణప్రదం.. ఏమాత్రం దాపరికం లేని, నిర్భయమైన, అత్యంత ప్రత్యేకమైన వ్యక్తిత్వం..!! ఆమెనే మన 'రుక్మిణి'.. రుక్మిణిగా ఆఫియా సయ్యద్‌ను పరిచయం చేసుకుందాం.

అలియాస్‌రుక్మిణి యొక్క ప్రాణం ఆమెనే..' అంటూ తెలిపారు. ప్రజెంట్ ఈ గ్లింప్స్ వైరల్ అవుతూ విశేషంగా ఆకట్టుకుంటోంది. కాగా.. మలయాళంలో బ్లాక్‌బస్టర్ హిట్ అయిన 'ప్రేమలు' సినిమాకు హిందీ రీమేక్‌గావచ్చిన 'ప్రేమ్ కీటాను' చిత్రంతో ఈ ఆఫియా సయ్యద్ హీరోయిన్‌గా పరిచయమైంది. కానీ ఈ సినిమా పెద్దగా హిట్ అందుకోలేదు. మరి తెలుగులో అలియాస్ రుక్మిణితో ఎంట్రీ ఇస్తున్న ఈ అమ్మడుకి ఇక్కడ ఎలాంటి సక్సెస్ దక్కుతుందో వేచి చూడాల్సి ఉంది.

కాలు తొక్కినందుకు సినిమా నుంచి తీసెయ్యమన్నారు!



అలనాటి అందాల తారా లయ ప్రస్తుతం సెకండ్ ఇన్నింగ్స్‌పై ఫోకస్ పెట్టింది. ఈ మేరకు వచ్చిన అవకాశాలు అందుకుంటూ మరోసారి నిలదొక్కుకునేందుకు ప్రయత్నిస్తున్న ఈ హీరోయిన్ తాజాగా ఓ ఇంటర్వ్యూలో పాల్గొని నందమూరి నటసింహం బాలకృష్ణపై షాకింగ్ కామెంట్స్ చేసింది. 'బాలకృష్ణ గారికి నిజంగానే అంత కోపమా' అనే ప్రశ్నపై స్పందించిన ఈమె.. షూటింగ్‌లో జరిగిన ఓ షాకింగ్ సంఘటనను చెప్పుకొచ్చింది. ఈ మేరకు నందమూరి బాలకృష్ణతో కలిసి 'విజయేంద్ర వర్మ' సినిమాలో నటించిన అనుభవాలను హీరోయిన్ లయ పంచుకుంటూ.. 'బాలయ్యకు చాలా కోపమని బయట విని మొదట్లో భయపడేదాన్ని. కానీ ఆయనతో పనిచేశాక ఎంతో సరదాగా, ఆప్యాయంగా ఉంటారని అర్థమైంది. 'బాలకృష్ణ గారికి నిజంగానే అంత కోపమా' అనే ప్రశ్నపై స్పందించిన ఈమె.. షూటింగ్‌లో జరిగిన ఓ షాకింగ్ సంఘటనను చెప్పుకొచ్చింది. ఈ మేరకు నందమూరి బాలకృష్ణతో కలిసి 'విజయేంద్ర వర్మ' సినిమాలో నటించిన అనుభవాలను హీరోయిన్ లయ పంచుకుంటూ..ఓ పాట షూటింగ్‌లో డ్యాన్స్ ప్రాక్టీస్ చేస్తుండగా పొరపాటున ఆయన కాలు తొక్కేశాను. దీంతో బాలయ్య ప్యాకప్ చెప్పి, నన్ను సినిమా నుంచి తీసేయమన్నట్లు మాట్లాడటంతో నిజంగానే భయపడి ఏడ్చేశాను. అది గమనించిన బాలయ్య వెంటనే నవ్వుతూ 'సరదాగా అన్నాను.. నిజమనుకోవద్దు' అని చెప్పారు. దాంతో కూల్ అయ్యాను.అంతేకాదు, డ్యాన్స్ చేసేటప్పుడు ఆయన నన్ను ఎంతో ప్రోత్సహించేవారు కొన్నిసార్లు నాకంటే బాగా చేస్తున్నావంటూ మెచ్చుకునేవారు' అంటూ ఆనాటి జ్ఞాపకాలను పంచుకుంది లయ.

అంతుచిక్కని రహస్యాల నేపథ్యంలో!

ఆది సాయికుమార్ హీరోగా త్రిశూల్ ఎంటర్‌టైన్‌మెంట్స్ ఓ భారీ సినిమాతో ప్రేక్షకుల ముందుకు వచ్చేందుకు సిద్ధమవుతోంది. ప్రొడక్షన్ నెం. 3గా వ్యవహరిస్తున్న ఈ చిత్రాన్ని ప్రశాంత్ జి రుద్రప్ప నిర్మిస్తున్నారు. నవరసన్ కథ, స్క్రీన్‌ప్లే అందించడంతో పాటు దర్శకత్వం వహిస్తున్నారు. దైవిక రహస్యాల నేపథ్యంలో సాగే థ్రిల్లర్‌గా రూపొందుతున్న ఈ సినిమా.. ఆధ్యాత్మికత, విశ్వాసం, ప్రాచీన నమ్మకాలు, అంతుచిక్కని రహస్యాలతో కూడిన విభిన్నమైన సినీ ప్రపంచాన్ని పరిచయం చేయనుంది. అద్భుతమైన కథనం, బలమైన భావోద్వేగాలు, ఉత్కంఠభరితమైన సన్నివేశాలతో ప్రేక్షకులకు మరపురాని థియేట్రికల్ ఎక్స్ పీరియన్స్ అందించడమే లక్ష్యంగా చిత్ర బృందం ఈ సినిమాను రూపొందిస్తోంది. ఈ సినిమా అనౌన్స్‌మెంట్ పోస్టర్ డార్క్, మిస్టరీ వాతావరణంతో పాటు ఉత్కంఠను రేకెత్తిస్తోంది. ప్రొడక్షన్ నెం. 3గా వ్యవహరిస్తున్న ఈ చిత్రాన్ని ప్రశాంత్ జి రుద్రప్ప నిర్మిస్తున్నారు. నవరసన్ కథ, స్క్రీన్‌ప్లే అందించడంతో పాటు దర్శకత్వం వహిస్తున్నారు. ఆధ్యాత్మికత, విశ్వాసం, ప్రాచీన నమ్మకాలు, అంతుచిక్కని రహస్యాలతో కూడిన విభిన్నమైన సినీ ప్రపంచాన్ని పరిచయం చేయనుంది. అతీంద్రియ రహస్యాలతో ముడిపడిన కథను ఈ పోస్టర్ సూచిస్తోంది.

మా డ్రెస్సులు మాయం చేయడంతో పాటు సైజులు మారుస్తున్నారు..



గత కొద్ది కాలంగా ఏఐ టెక్నాలజీ హీరోయిన్ల పాలిట శాపంగా మారుతోంది. కొంతమంది కేటుగాళ్లు పలు హాట్ వీడియోలను నెట్టింట షేర్ చేస్తూ సంచలనం సృష్టిస్తున్నారు. దీనిపై ఇప్పటికే ఎంతో మంది హీరోయిన్లు ఆవేదన వ్యక్తం చేయగా.. తాజాగా, హీరోయిన్ శ్రియా శరణ్ తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. సాంకేతికత పేరుతో కొందరు ఆకతాయిలు హీరోయిన్ల ఫోటోలను క్రియేట్ చేస్తూ ఆన్‌లైన్‌లో వదులుతున్న తీరుపై ఆమె స్పందించారు. తాను కూడా ఈ ఏఐ మోర్ఫింగ్ బాధితురాలినేనని చెప్తూ ఘాటు వ్యాఖ్యలు చేశారు. ఆన్‌లైన్‌లో తన మార్ఫింగ్ ఫోటోలు చక్కర్లు కొట్టడంపై శ్రియ మాట్లాడుతూ.. కొన్నిసార్లు ఆ ఫొటోలు చూస్తే అసలు అక్కడ ఉన్నది నేనేనా అని తనకు కూడా నవ్వొస్తుందని సరదాగా అన్నారు. మన శరీర భాగాల సైజులను ఇష్టమొచ్చినట్లు మార్చేయడం, మనం వేసుకున్న డ్రెస్సులను ఏఐ సాయంతో మాయం చేయడం లాంటివి చేస్తుంటారని తెలిపారు. ఇలాంటి పిచ్చి పనులను చూసి మొదట్లో తేలిగ్గా తీసుకున్నప్పటికీ, రోజురోజుకూ ఇది చాలా విసుగు తెప్పిస్తోందని, అసలు ఇది పద్ధతే కాదని ఆమె మండిపడ్డారు. ఏఐ టెక్నాలజీ వల్ల ఎన్నో లాభాలు ఉన్నప్పటికీ, దానివల్ల జరిగే నష్టాలు కూడా అంతే ప్రమాదకరంగా ఉంటాయని శ్రియ హెచ్చరించారు. టెక్నాలజీ అనేది ప్రతిసారీ ఒకలా ఉండదని, కాలం మారుతున్న కొద్దీ ఇలాంటి సరికొత్త సమస్యలతో ఎలా జీవించాలో లేదా వాటిని ఎలా ఎదుర్కోవాలో మనం నేర్చుకోవాల్సిందేనని ఆమె అభిప్రాయపడ్డారు. ప్రస్తుతం శ్రియ చేసిన వ్యాఖ్యలు నెట్టింట హాట్ టాపిక్‌గా మారాయి.

ఒక కల నిజమైనట్లు అనిపించింది!

పలు చిత్రాల్లో నటించి ఫుల్ క్రేజ్ రాబట్టుకున్న యంగ్ బ్యూటీ అనన్య పాండే తాజాగా మరో అరుదైన బాధ్యతను అందుకున్నారు. ఇటీవల 'చాంద్ మేరా దిల్' చిత్రంతో ప్రేక్షకులను పలకరించిన ఈ భామ, రాబోయే ప్రతిష్టాత్మక ఎఎఈం అవార్డ్స్ 2027 వేదికకు సహ-హోస్ట్‌గా వ్యవహరించనున్నారు. నటిగా తనదైన అందం, అభినయంతో అభిమానులకు సంపాదించుకున్న ఆమె, ఇప్పుడు తొలిసారి యాంకర్‌గా అవార్డుల వేదికను హోస్ట్ చేస్తుండటం విశేషం. ఈ సందర్భంగా ఎఎఈంతో తనకున్నఅనుబంధాన్ని గుర్తుచేసుకుంటూ అనన్య ఎమోషనల్ కామెంట్స్ చేశారు. ఐఫా వేదికలో భాగం కావడం తనకెప్పుడూ ఎంతో ప్రత్యేకమని అనన్య అన్నారు. అబుదాబిలోని యాస్ ఐలాండ్‌లో ఉన్న ప్రతిష్టాత్మక వేదికపైనే తాను మొదటిసారి స్టేజ్ పెర్ఫార్మన్స్ ఇచ్చానని, ఆ క్షణంలో కలిగిన ఉత్సాహం ఇప్పటికీ తన గుండెల్లో అలాగే ఉందని ఆమె గుర్తుచేసుకున్నారు. చిన్నప్పటి నుంచి ఐఫా అవార్డ్స్‌ను టీవీల్లో చూస్తూ పెరిగిన తనకు, భారతీయ సినిమాకు సంబంధించిన ఆ అద్భుతమైన వేదికలో భాగం కావడం ఒక కల నిజమైనట్లు అనిపించిందని తెలిపారు. కాలక్రమేణా ఐఫా తన సినీ ప్రయాణంలో ఒక అందమైన భాగంగా మారిపోయిందని చెప్పారు. ఇలాంటి ప్రతి వేదిక ద్వారా తాను ఎంతో నేర్చుకున్నానని, కెరీర్‌లో మరింతగా ఎదగడానికి, తనలోని సరికొత్త నైపుణ్యాలను బయటపెట్టుకోవడానికి మంచి అవకాశాలు దక్కాయని అనన్య వెల్లడించారు. ఎప్పటికీ గుర్తుండిపోయే మధురమైన జ్ఞాపకాలను సొంతం చేసుకునే అవకాశం ఐఫా ద్వారానే కలిగిందని తెలిపారు. ఐఫా వేదికపై ఉండే జోష్, అక్కడి వాతావరణం, ప్రేక్షకుల అరుపులు, అలాగే మన సినిమా ఇండస్ట్రీకి చెందిన ఎంతోమంది ప్రముఖులంతా ఒకేచోట చేరి చేసే సందడిలో నిజంగానే ఒక ప్రత్యేకమైన మ్యాజిక్ ఉంటుందని ఆమె అభిప్రాయపడ్డారు. ఇప్పుడు ఏకంగా ఐఫా అవార్డ్స్‌కు సహ



-హోస్ట్‌గా ఒక సరికొత్త బాధ్యతతో ఐఫా 2027 వేదికపైకి వస్తుండటం తనకెంతో సంతోషాన్నిస్తోందని అనన్య అన్నారు. మళ్లీ అదే వేదికపైకి వెళ్లి, మన దేశంలోని గొప్ప నటులు, అద్భుతమైన కథలు, విజయాలను అందరితో కలిసి వేదుకలా సెలబ్రేట్ చేసుకునే అవకాశం రావడం తనలో ఉత్సాహాన్ని నింపుతోందని చెప్పారు.

విజయ్ సేతుపతి ట్రైన్ రిలీజ్ డేట్ ఫిక్స్!



తెలుగు, తమిళం అని తేడా లేకుండా సూపర్ ఫ్యాన్ ఫాలోయింగ్ సంపాదించుకున్నాడు కోలీవుడ్ స్టార్ హీరో విజయ్ సేతుపతి. ప్రస్తుతం ఈ హీరో బ్యాక్ టు బ్యాక్ ప్రాజెక్టులు చేస్తుండగా.. వాటిలో 'ట్రైన్' ఒకటి. కోలీవుడ్ స్టార్ డైరెక్టర్ మిస్కిన్ దర్శకత్వం వహిస్తున్న ఈ యాక్షన్ డ్రామా నుంచి ఇప్పటికే వచ్చిన ప్రతి అప్డేట్ ప్రేక్షకులను ఎంతగానో ఆకట్టుకోగా.. తాజాగా మరో సాలిడ్ అప్డేట్ ఇచ్చారు మేకర్స్. ఈ సినిమా రిలీజ్ డేట్‌ను ప్రకటిస్తూ ఓ సరికొత్త పోస్టర్‌ను పంచుకున్నారు. 'ప్రయాణానికి సిద్ధమవ్వండి! ట్రైన్ ప్రపంచవ్యాప్తంగా డిసెంబర్ 4న థియేటర్లలోకి దూసుకురానుంది!' అంటూ ప్రకటించారు. కాగా.. వీ క్రియేషన్స్ బ్యానర్‌పై కలైపులి ఎస్.థాను నిర్మిస్తున్న ఈ మూవీలో శృతి హాసన్, నాజర్, దివ్య శర్మ, జయరామ్, వినయ్ రాయ్, నరైన్ తదితరులు కీలక పాత్రల్లో కనిపించనున్నారు.

బాలీవుడ్‌లో అదృష్టాన్ని పరీక్షించుకోబోతున్న బేబమ్మ

'ఉప్పెన' సినిమాతో ఇండస్ట్రీకి వచ్చి బాక్సాఫీస్‌ను షేక్ చేసి, ఓవర్ నైట్ లోనే కుర్రకారు గుండెల్లో గూడు కట్టుకున్న క్యూట్ బ్యూటీ కృతి శెట్టి. ఆ తర్వాత తెలుగు, తమిళ భాషల్లో పలు చిత్రాల్లో నటించారు. అయితే వరుస అవకాశాలు దక్కించుకున్నప్పటికీ సరైన హిట్ అందుకోలేకపోయింది. ఇక ఇటీవల విష్ణేష్ శివన్ దర్శకత్వంలో 'లవ్ ఇన్సూరెన్స్ కంపెనీ' సినిమాలో నటించిన ఈ ముద్దుగుమ్మ భారీ డిజాస్టర్‌ను చవిచూసింది. ప్రస్తుతం జయం రవి సరసన 'జీనీ' అనే భారీ చిత్రంలో నటిస్తున్నారు. ఇదిలా ఉంటే.. తాజాగా, కృతి శెట్టికి సంబంధించిన ఓ వార్త నెట్టింట చక్కర్లు కొడుతోంది. ఈ భామ, ఇప్పుడు బాలీవుడ్‌లోకి తన అదృష్టాన్ని పరీక్షించుకోబోతున్నట్లు టాక్. ఒక రొమాంటిక్ లవ్ స్టోరీతో హిందీ ఇండస్ట్రీలో అడుగుపెడుతున్నట్లు తెలుస్తోంది. ఈ ప్రాజెక్ట్‌ను ప్రముఖ దర్శకుడు రోహిత్ శెట్టి వద్ద సుదీర్ఘ కాలం పాటు పని చేసిన విధి ఘోడ్గాంకర్ తెరకెక్కించనున్నారట. ఏవీఎస్ స్టూడియోస్ బ్యానర్‌పై అభిషేక్ ఎస్ వ్యాస్ దీనిని నిర్మిస్తుండగా, ఈ ఏడాదే ఈ సినిమా షూటింగ్ పట్టాలెక్కనున్నట్లు సమాచారం. చిత్రంలో కృతి శెట్టిని ఒక సరికొత్త అవతార్‌లో చూపించేందుకు మేకర్స్ ప్లాన్ చేస్తున్నారట. తమిళంలో కలిసిరాని అదృష్టం.. బాలీవుడ్‌లో అయినా కలిసొచ్చి సరైన హిట్ పడుతుందా? లేక నిరాశనే ఎదురవుతుందా? అనే అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు.

